గుంట పొడవు, వెడల్పు, లోతు ఎంతెంత ఉన్నాయో కొలవాలి. వాటిని ఒకదానితో ఒకటి గుణించాలి. అలా చేయగా వచ్చేదే గుంట ఘనపరిమాణం.

పొడవు x వెడల్పు x లోతు = ఘనపరిమాణం

**ఉదాహరణకు :**

గుంట పొడవు 2 అడుగులు, వెడల్పు 2 అడుగులు, లోతు 3 అడగులు అయితే దాని ఘనపరిమాణం ఎంత?

2 x 2 x 3 = 12 ఘనపు అడుగులు దాని ఘనపరిమాణం అవుతుంది.

కోపు, బంట, బరాసు అనే పదాలు ఘనపరిమాణాన్ని తెలిపే కొలతలే.

100 ఘనపు అడుగులైతే 1 కోపు లేదా బంట/బరాసు అవుతుంది.

ఘనపరిమాణాన్ని తెలుపడానికి కూడా అడుగుల లెక్కనే ఎక్కువగా వాడతారు. ఘనపుటడుగులు అంటుంటారు.

# అభ్యాసాలు

**1.** కింద ఇచ్చిన బొమ్మలను వాటి పేర్లతో జత చేయండి.

| | |
|---|---|
|  | ఈక |
|  | జడ |
|  | సీతాఫలం |
|  | అల్లం |
|  | గబ్బిలం |

**2.** కింది పదాలను అర్థవంతంగా జతపరచండి.

| | |
|---|---|
| మాట్లాడేందుకు | రిబ్బన్ |
| తినేది | ఫోన్ |
| పాప జడకు | దిబ్బరొట్టె |
| కిందపడితే తగిలేది | దెబ్బ |

## 3. కింది లెక్క చేయండి.

1. ఒక అట్ట డబ్బా పొడవు 3 మీటర్లు, వెడల్పు 2 మీటర్లు, ఎత్తు 1 మీటరు అయితే దాని ఘనపరిమాణం ఎంత?

2. ఇంట్లో బియ్యం డబ్బా పొడవు 3 మీటర్లు, వెడల్పు 2 మీటర్లు, లోతు 4 అడుగులు అయితే దాని ఘనపరిమాణం ఎంత?

## 4. కింది వాటిని జతపరచండి.

భీమ్ - యు పి ఐ

ఫేస్‌బుక్

యూట్యూబ్

వాట్సాప్

## కింది చిత్రాన్ని చూసి మీకు అర్థమైన విషయాలు రాయండి.



## పాఠం - 12

# ఎన్నికల్లో ఓటా? నోటా?... నిర్ణయం మీదే

**బొమ్మలు చూడండి ఆలోచించి మాట్లాడండి**

**మాటా మంతీ**

1) మీరు ఎప్పుడైనా ఓటు వేశారా?
2) ఎన్నికలలో మీరు ఎప్పుడైనా పోటీ చేశారా?
3) ఓటు వేయడానికీ, ఎన్నికలలో పోటీ చేయడానికీ తేడా ఏమిటి?
4) ఏ వయస్సులో ఓటు హక్కు వస్తుంది?
5) ఓటు వేయడంలో మీకు ఎప్పుడైనా ఏదైనా ఇబ్బంది కలిగిందా?



# పాఠం - 12
## ఎన్నికల్లో ఓటా? నోటా?... నిర్ణయం మీదే

**ఇవి నేర్చుకుందాం**

ఎ ఓ ణ

కాలమానం

**1. బొమ్మలను చూసి పేర్లను చదవండి**



ఎలుక




ఓటు



ఎండు మిర్చి



స్వర్ణం

**వాలంటీర్‌కు సూచనలు :**
ప్రతీ అభ్యాసకునిచేత బొమ్మల కింద ఉన్న పదాలలోని ఒక్కో అక్షరాన్ని వేలుతో చూపుతూ చదివించాలి.

**2.** **బొమ్మల పేర్లు కింది ఖాళీలలో రాయండి.**



ఎరువు



ఓటు



స్వర్ణం

ఎరువు

ఓటు

స్వర్ణం

## కాలమానం

కాలాన్ని ఎలా కొలుస్తారో తెలుసా? మనం ఒకసారి కనురెప్ప మూసి తెరచే కాలం సుమారుగా ఒక సెకను అనవచ్చు.

| | | | |
|---|---|---|---|
| 60 | సెకన్లు | = | 1 నిమిషం |
| 60 | నిమిషాలు | = | 1 గంట |
| 24 | గంటలు | = | 1 రోజు |
| 7 | రోజులు | = | 1 వారం |
| 4 | వారాలు | = | 1 నెల |
| 12 | నెలలు | = | 1 సంవత్సరం |

## వారాలు

| | |
|---|---|
| ఆదివారం | గురువారం |
| సోమవారం | శుక్రవారం |
| మంగళవారం | శనివారం |
| బుధవారం | |

# నెలలు

| | |
|---|---|
| జనవరి | జూలై |
| ఫిబ్రవరి | ఆగష్టు |
| మార్చి | సెప్టెంబర్ |
| ఏప్రిల్ | అక్టోబర్ |
| మే | నవంబర్ |
| జూన్ | డిసెంబర్ |

# గడియారం చూద్దాం

గడియారంలోని పెద్దముల్లు నిమిషాలను, చిన్నముల్లు గంటలను తెలుపుతాయి. పెద్దముల్లు ఒక అంకె నుండి మరొక అంకెకు చేరుకునేందుకు 5 నిముషాల కాలం పడుతుంది. చిన్నముల్లు ఒక అంకె నుండి మరొక అంకెకు చేరడానికి ఒక గంట పడుతుంది. ఈ లోగా పెద్దముల్లు గడియారంలో ఒకసారి గుండ్రంగా తిరుగుతుంది.




ఈ గడియారంలో
10 గంటలు అయింది




ఈ గడియారంలో
2 గంటలు అయింది

# అభ్యాసాలు

**1. చదవండి**

సింహం ఖరీదు ఖాతా ఫిర్యాదు
ఎలుక ఎరువు ఎకరం ఓటు
ఓరుగల్లు ఓపిక ఓర్పు వర్ణం నిర్ణయం
ఆలోచించి ఓటువేయండి.
సరైన వారిని ఎన్నుకోండి.
వెలకట్టలేని ఓటును అమ్ముకోకండి.
మన ఓటే ప్రజాస్వామ్యానికి బలం.

**2. కింది వాటిల్లో ఎ, ఓ అక్షరాలు ◌ణ ఒత్తు ఉన్న పదాలను రాయండి**

ఎండ ఓటు వర్ణన నిర్ణయం ఓడ ఎరువు

| ఎ | ఓ | ◌ణ |
|---|---|---|
| ______ | ______ | ______ |
| ______ | ______ | ______ |
| ______ | ______ | ______ |

**3. కింద ఇచ్చిన పదాలతో ఖాళీలు నింపండి.**

ఎండాకాలం | సువర్ణ | ఓటు | పొలం

1. మాకు 3 ఎకరాల ........... ఉంది.
2. వడియాలు ................. లో పెడతారు
3. నేను .................. వేశాను.
4. నా పేరు .................

## 4. కింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| 60 నిమిషాలు | ఒక సంవత్సరం |
| 12 నెలలు | ఒక గంట |
| 60 సెకండ్లు | ఒక రోజు |
| 24 గంటలు | ఒక నిమిషం |

## 5. కింది గడియారాలను చూసి టైం ఎంత అయిందో రాయండి.







........ గంటలు ........ గంటలు

## 6. కింది వాటికి జవాబులు రాయండి?

1. వారానికి ఎన్ని రోజులు? ......................
2. ఎన్ని నెలలు అయితే సంవత్సరం? ......................
3. నెలకి ఎన్ని రోజులు? ......................
4. ఆదివారం ఎన్ని రోజులకు ఒకసారి వస్తుంది? ......................
5. జనవరి నెలలో ఎన్ని రోజులు ఉంటాయి? ......................

## కింది చిత్రంలో మీకు అర్థమైనవి చెప్పండి, రాయండి.



# పాఠం - 13

# నైపుణ్యాలను పెంచుకో - అభివృద్ధిని సాధించు

**బొమ్మలు చూడండి**
**ఆలోచించి మాట్లాడండి**













# పాఠం - 13
# నైపుణ్యాలను పెంచుకో అభివృద్ధిని సాధించు

ఇవి నేర్చుకుందాం

ణ ధ ృ ్ధ

డిజిటల్ గడియారం

## 1. బొమ్మలను చూసి పేర్లను చదవండి



బాణం




ఆధార్ కార్డు



వృక్షం



వృద్ధురాలు

**వాలంటీర్‌కు సూచనలు :**
ప్రతీ అభ్యాసకునిచేత బొమ్మల కింద ఉన్న పదాలలోని ఒక్కో అక్షరాన్ని వేలుతో చూపుతూ చదివించాలి.

**2.** **బొమ్మల పేర్లు కింది ఖాళీలలో రాయండి.**



వీణ




ధనం



వృక్షం

వీణ ____________________

ధనం ____________________

వృక్షం ____________________

## డిజిటల్ గడియారం

డిజిటల్ గడియారంలో సమయం నేరుగా అంకెలలో చూపబడుతుంది. రైల్వేస్టేషన్, సెల్‌ఫోన్ మొదలైన వాటిలో ఈ గడియారాలు ఉంటాయి. ఇవి 12 గంటలను కాక 24 గంటలను కూడా చూపుతాయి. 24 గంటలు చూపే గడియారం మధ్యాహ్నం 12 తరువాత వరుసగా 13, 14, 15....నుండి 24 వరకు చూపుతాయి. 17 గం॥లు అంటే సా॥ 5 గం॥లని. 23 గంటలు అని చూపుతుంటే అది రాత్రి 11 గంటలు అని తెలుసుకోవాలి. నిముషాలు మామూలే.






# అభ్యాసాలు

**1. కింద ఇచ్చిన బొమ్మలను వాటి పేర్లతో జత చేయండి.**



ఖడ్గ మృగం



వృక్షం



బాణం



ఆధార్ కార్డు



ధనం

**2. కింది ఇచ్చిన వాటిలో ృ ణ ధ ్ధ లను గుర్తించి సున్నా చుట్టండి.**

అమృతం ప్రయాణం రాధ అబద్ధం
గణనీయం వృధా ధనధాన్యాలు నిబద్ధత

**3.** **కింది పదాలను చదివి రాయండి.**

ఆభరణం ____________________

ధనం ____________________

బుద్ధి ____________________

వృద్ధి ____________________

**4.** **కింది అక్షరాలను కలిపి పదాలను రాయండి.**




____________________

____________________

____________________

**5.** **కింది డిజిటల్ గడియారాలలో సమయం ఎంతైందో చూసి రాయండి.**







____________________ ____________________

యాదమ్మ తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ఎక్కి హైదరాబాద్ నుండి భోపాల్ వరకు ప్రయాణం చేస్తుంది. ఈ రైలు యొక్క కాల పట్టికను 24 గంటల గడియారం ప్రకారం సమయం ఇవ్వబడింది.

# తెలంగాణ ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్

| క్ర. సం. | స్టేషన్ పేరు | స్టేషన్‌కు వచ్చు సమయం | స్టేషన్ నుండి బయలుదేరు సమయం | ప్రయాణించిన దూరం (కి.మీ.) |
|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ | 06.00 | 06.10 | 0.కి.మీ. |
| 2. | సికింద్రాబాద్ | 06.20 | 06.25 | 9.3 |
| 3. | ఖాజీపేట జంక్షన్ | 08.03 | 08.05 | 140.9 |
| 4. | రామగుండం | 09.28 | 09.30 | 234.0 |
| 5. | మంచిర్యాల | 09.45 | 09.46 | 247.7 |
| 6. | బెల్లంపల్లి | 10.10 | 10.11 | 267.4 |
| 7. | సిర్పూర్ కాగజ్‌నగర్ | 10.39 | 10.40 | 306.1 |
| 8. | బల్‌హర్ష | 12.05 | 12.10 | 376.0 |
| 9. | చంద్రపూర్ | 12.28 | 12.30 | 389.7 |
| 10. | నాగ్‌పూర్ | 15.20 | 15.25 | 584.4 |
| 11. | భోపాల్ | 21.45 | 21.55 | 974.7 |

## పైన ఇచ్చిన కాలపట్టిక చూసి చెప్పండి

1. యాదమ్మ ఖాజీపేట ఎప్పుడు చేరుకుంటుంది? 12 గంటల గడియారంలో అప్పుడు సమయం ఎంత? ......................
2. సికింద్రాబాద్ నుండి నాగ్‌పూర్ చేరుకోవడానికి ఎంత సమయం పడుతుంది? ..........................
3. ఖాజీపేట నుండి భోపాల్‌కు ఎన్ని కిలోమీటర్ల దూరం ఉంది? ...............
4. చంద్రపూర్‌కు ఎన్ని గంటలకు రైలు వచ్చును? .........................

# రైలు టికెట్

## యాదమ్మ కొన్న టికెట్ చూడండి




1. యాదమ్మ ప్రయాణించిన రైలు పేరు ఏమిటి? ......................

2. రైలు నంబర్ ఎంత? ......................

3. కోచ్ నంబర్ ఎంత? ......................

4. సీటు నంబరు ఎంత? ......................

5 టికెట్ కోసం రూ. 1,000 ఇస్తే ఎంత తిరిగి వస్తుంది? ...............

6. పి.ఎన్.ఆర్. నంబర్ ఎంత? ......................

7. ప్రయాణం తేది ......................

8. ప్రయాణం దూరం ......................

9. ప్రారంభ స్టేషన్ పేరు ......................

## పాఠం - 14

# దేశాన్ని ప్రేమిద్దాం - జాతి ఘనతను చాటుదాం

**బొమ్మలు చూడండి ఆలోచించి మాట్లాడండి**













# పాఠం - 14
# దేశాన్ని ప్రేమిద్దాం - జాతి ఘనతను చాటుదాం

ఇవి నేర్చుకుందాం

శ

క్యాలెండర్

**1.** బొమ్మలను చూసి పేర్లను చదవండి



శంఖం



శిశువు



గోశాల



శరం

**వాలంటీర్‌కు సూచనలు :**
ప్రతీ అభ్యాసకునిచేత బొమ్మల కింద ఉన్న పదాలలోని ఒక్కో అక్షరాన్ని వేలుతో చూపుతూ చదివించాలి.

# క్యాలెండర్

సంవత్సరానికి 12 నెలలు ఉంటాయి. కొన్ని నెలలకు 30 రోజులు. మరి కొన్ని నెలలకు 31 రోజులు. ఫిబ్రవరి నెలకు 28 లేదా 29 రోజులు ఉంటాయి. సంవత్సరంలో మొదటి నెల జనవరి, చివరి నెల డిసెంబరు.

## జనవరి 2024

| Sun | Mon | Tue | Wed | Thu | Fri | Sat |
|---|---|---|---|---|---|---|
| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

## అభ్యాసాలు

### 1. ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. మన దేశం పేరేమిటి?

జ ______________________________

2. మన జెండాలో ఎన్ని రంగులు ఉన్నాయి?

జ ______________________________

3. మన రాజ్యాంగం ఎవరి అధ్యక్షతన రాశారు?

జ ______________________________

4. జాతీయ జెండాను రూపొందించింది ఎవరు?

జ ______________________________

5. మన జాతీయ గీతం ఏది?

______________________________

### 2. కింద ఇచ్చిన పదాలతో ఖాళీలను నింపండి.

| జనాభా | 200 | భారతదేశం | ధర్మచక్రం | స్వామివివేకానంద |
|---|---|---|---|---|

1. మన జెండా మధ్యలో .................. ఉంటుంది.
2. మన దేశంలో .................. ఎక్కువ.
3. ఇంగ్లీషు వారు ................ కన్నా ఎక్కువ ఏండ్లు పరిపాలించారు.
4. మన దేశం పేరు ............................
5. మనదేశ ఘనతను .................. ప్రపంచానికి చాటి చెప్పారు.

| 3. | కింద ఇచ్చిన పదాలతో సొంత వాక్యాలు రాయండి. |
|---|---|

1. పశువులు ..........................................................
2. సంత ..........................................................
3. బోనాలు ..........................................................
4. జరిమానా ..........................................................
5. జాతర ..........................................................

కింద ఇచ్చిన క్యాలెండరు బొమ్మను చూసి. కింది వాటికి సమాధానాలు రాయండి.

| ఫిబ్రవరి 2024 | | | | | | |
|---|---|---|---|---|---|---|
| S ఆది | M సోమ | T మంగళ | W బుధ | T గురు | F శుక్ర | S శని |
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | | |

1. ఈ నెలలో ఎన్ని ఆదివారాలు ఉన్నాయి? ......................
2. 17 ఫిబ్రవరి ఏరోజు అవుతుంది? ..........................
3. ఈ నెలలో 4వ శనివారం ఏ తారీఖు? ..........................
4. ఈ నెల ఏ వారంతో ముగుస్తుంది? ..........................

# పాఠం - 15

# జాగ్రత్తలు తీసుకుందాం - విపత్తులను ఎదుర్కొందాం

**బొమ్మలు చూడండి ఆలోచించి మాట్లాడండి**







# పాఠం - 15
## జాగ్రత్తలు తీసుకుందాం
## విపత్తులను ఎదుర్కొందాం

ఇవి నేర్చుకుందాం

| ్త | ్క |
|---|---|

భాగాలు

**1. బొమ్మలను చూసి పేర్లను చదవండి**



సుత్తి



నత్త



నక్క



తక్కెడ

**వాలంటీర్‌కు సూచనలు :**
ప్రతీ అభ్యాసకునిచేత బొమ్మల కింద ఉన్న పదాలలోని ఒక్కో అక్షరాన్ని వేలుతో చూపుతూ చదివించాలి.

**2.** **బొమ్మల పేర్లు కింది ఖాళీలలో రాయండి.**



కత్తి



పత్తి



కుక్క

కత్తి

పత్తి

కుక్క

## భాగాలు

**చదివి తెలుసుకోండి**

అమ్మ ఒక పెద్ద రొట్టె చేసింది. దానిని రెండు సమాన భాగాలుగా చేసింది. ఒక సగ భాగంను తీసుకొని రెండు సమాన భాగాలు చేసి రాజు, రాములు ఇద్దరికి ఇచ్చింది. ఒకొక్కరికి ఎంత భాగం వచ్చింది? ఈ కింది బొమ్మను చూసి చెప్పండి

| | | |
|---|---|---|
|  | ఒకటి | 1 పూర్తి భాగం |
|  | సగము లేదా అర భాగం | 1లో 2 సమాన భాగాలు - సగము లేదా అర భాగం |
|  | పావు భాగం | 1లో 4 సమానమైన భాగాలు - నాలుగవ వంతు లేదా పావు భాగం |

భిన్నాలను ఈ రకంగా కూడా రాస్తాము.

1



1/4

1/2



3/4

1


1/4


1/2


3/4


## బొమ్మను గుర్తించండి... చదవండి.



అంబులెన్స్



తొక్కిసలాట



భూకంపం



వరదలు

## అభ్యాసాలు

**1.** **పక్కనున్న బొమ్మను చూసి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**




1. రొట్టెలో రాజు తిన్న భాగం?

   [ ]

2. రొట్టెలో రాము తిన్న భాగమెంత?

   [ ]

3. రొట్టెలో మిగిలిన భాగమెంత?

   [ ]

అమ్మ రొట్టెను 3 సమ భాగాలుగా చేసి పంచితే ఇలా ఉంటుంది.

| | | |
|---|---|---|
|  రొట్టె = 1 |  మూడులో రెండు భాగాలు = 2/3 |  మూడవ భాగం = 1/3 |

**వాలంటీర్‌కు సూచనలు**

రొట్టె ఉదహరణలాగ ఆపిల్ లాంటి గుండ్రని పండు సహాయంతో కూడా భాగాల గురించి చెప్పవచ్చు.

మూడు భాగాలుగా చేసి ఒకొక్కరికి ఒక భాగం ఇస్తే రాము రాజులకు ఇంతకు ముందు కంటే ఎక్కువ వాటా వస్తుందా? ఆలోచించి చెప్పండి?

.........................................................




**2) 2 లీటర్ల సీసాను నింపాలంటే ఎన్ని 500 మి.లీ. సీసాల నీరు అవసరం?**

**3. రోడ్డు ప్రమాదంలో 55 మంది గాయపడ్డారు. ఒక అంబులెన్స్ 5 మందిని తీసుకువెళ్లగలదు. 55 మందికి ఎన్ని అంబులెన్స్‌లు కావాలి?**

## పాఠం - 16

# జజ్జనకరి జనారే తెలంగాణ భళారే!

**బొమ్మలు చూడండి ఆలోచించి మాట్లాడండి**



# పాఠం - 16
# జజ్జనకరి జనారే తెలంగాణ భళారే!

**ఇవి నేర్చుకుందాం**

ళ ్జ

ఆకారాలు, ఆకృతులు

**1. బొమ్మలను చూసి పేర్లను చదవండి**



మేళం



తాళం



బజ్జీలు



గజ్జెలు

**వాలంటీర్‌కు సూచనలు :**
ప్రతీ అభ్యాసకునిచేత బొమ్మల కింద ఉన్న పదాలలోని ఒక్కో అక్షరాన్ని వేలుతో చూపుతూ చదివించాలి.

**2.** **బొమ్మల పేర్లు కింద ఖాళీలలో రాయండి.**



పెళ్ళి



తాళి



గర్జెలు

పెళ్ళి

తాళి

గర్జెలు

## ఆకారాలు - ఆకృతులు

రోజువారి జీవితంలో ఎన్నో ఆకారాలను చూస్తూ ఉంటాం. ఆ ఆకారాలకు పేర్లు ఉన్నాయి.

చతురస్రంలో నాలుగు భుజములు సమానంగా ఉంటాయి

త్రిభుజంలో మూడు భుజాలు ఉంటాయి

దీర్ఘ చతురస్రం పలక వలె పొడవుగా ఉండి ఎదురు ఎదురు భుజాలు సమానంగా ఉంటాయి

వృత్తం గాజులా గుండ్రంగా ఉంటుంది



## అభ్యాసాలు

### 1. బొమ్మలను పేర్లతో జత చేయండి.

| | |
|---|---|
|  | మెదక్ చర్చి |
|  | రామప్ప దేవాలయం |
|  | రాష్ట్ర సచివాలయం |
|  | కాకతీయ తోరణం |
|  | చార్మినార్ |

### 2. ఇచ్చిన పదాలతో కింద ఖాళీలను నింపండి.

| | | | | |
|---|---|---|---|---|
| బుద్ధవిగ్రహం | పాలపిట్ట | రామప్పదేవాలయం | సమ్మక్క-సారక్క | జూన్ 2 |

1. తెలంగాణ రాష్ట్ర పక్షి ...............
2. కాకతీయులు .............. నిర్మించారు.
3. హుస్సేన్ సాగర్ మధ్యలో .................. ఉంది.
4. మేడారంలో .................... జాతర 2 ఏండ్లకు ఒకసారి జరుగుతుంది.
5. తెలంగాణ అవతరణ దినోత్సవం .......... నాడు జరుపుకుంటాం.

నిత్య జీవితంలో ఈ ఆకారాలలో అనేక వస్తువులను చూస్తూ ఉంటాం.

**3.** **కింది బొమ్మలను వాటి ఆకారం ఆధారంగా జత చేయండి.**

చతురస్రం

త్రిభుజం

దీర్ఘచతురస్రం

వృత్తం










## మమత వేసే చిత్రాలు

మమత విభిన్న ఆకారాలలో ఈ కింది చిత్రాలు వేసింది. త్రిభుజం ▲, చతురస్రం ■ , దీర్ఘ చతురస్రం ▬ , వృత్తం ● ల సహాయంతో రకరకాల చిత్రాలు వేసింది.



మమత తయారుచేసిన ఈ చిత్రాలలో మొత్తం ఎన్ని వృత్తాలు, ఎన్ని చతురస్రాలు, ఎన్ని దీర్ఘ చతురస్రాలు, ఎన్ని త్రిభుజాలు ఉపయోగించిందో లెక్కించండి?

| | | |
|---|---|---|
| మొత్తం త్రిభుజాలు | ▲ | ________ |
| మొత్తం చతురస్రాలు | ■ | ________ |
| మొత్తం దీర్ఘ చతురస్రాలు | ▬ | ________ |
| మొత్తం వృత్తాలు | ● | ________ |

మీరు కూడా త్రిభుజం ▲ చతురస్రం ■ దీర్ఘ చతురస్రం ▬ వృత్తాలను ● ఉపయోగించి కొన్ని బొమ్మలను తయారు చేయండి.

# 1. తిరుమల అడుగులు



తే.గీ. జీవితచదరంగమునందు మావి తీపి
వేప చేదుల బొందుచు విధికెదురుగ
నిలిచి కొనసాగుచు పదుచు గెలిచి
నడుచు వారు మార్గదర్శకులౌను వారె ఘనులు

పుట్టిన ప్రతి వ్యక్తికి తన జీవితంలో అనేక రకాలైన అనుభవాలు ఎదురౌతూనే ఉంటాయి. అందరికీ ఎక్కడో ఒక ఇబ్బంది ఏదో ఒక రూపంలో తటస్థిస్తూనే ఉంటుంది. దానిని ఎదుర్కోవడం అంత సులభమైన విషయం కాదు. గుండె ధైర్యం, తగిన ఆలోచన, శ్రద్ధ, ప్రణాళిక, ఆచరణీయత. ఇలాంటివన్నీ ఉండాలి. ఈ సాధనాక్రమంలో కొందరి అండ అత్యంత ముఖ్యం. దానితో విధిని ఎదిరిస్తూ ముందుకు వెళ్ళగలరు. అదెలా సాధ్యమో కింది వాస్తవ ఘటనను పరిశీలిద్దామా!

శారదా చట్టం బాల్య వివాహాలను నిషేధిస్తున్నప్పటికీ పాఠశాలకు వెళ్లి చక్కగా చదువు కుంటున్న 9వ తరగతి అమ్మాయికి పెళ్లి చేశారు. ఇక ఆ తర్వాత వైవాహిక జీవన క్రమంలో ఆ అమ్మాయి అనుకోని కష్టం ఎదుర్కోవాల్సి వచ్చింది. తన భర్త ఆరోగ్యం కొరకు ఆస్తి మొత్తం ఖర్చు పెట్టింది. విధి వెక్కిరించింది. భర్తనూ కోల్పోయింది. చేసిన అప్పులు తీర్చడానికి ఏకైక ఆధారం ఇల్లునూ అమ్మేసింది. చేతిలో చిల్లిగవ్వలేదు. జీవితం అగమ్యగోచరమైంది. అమ్మ గారింటికి వెళ్లాల్సి వచ్చింది. తాను ధైర్యాన్ని కోల్పోలేదు. కూలీ పనులకు వెళ్లేది. కానీ సంసార రథాన్ని లాగటానికి ఈ సంపాదన చాలదని తేలింది. అదే సమయంలో స్వయం సహాయక సమూహాల (SHG) గూర్చి విన్నది. 2007లో అందులో చేరింది. ఆ సంఘం ద్వారా ఒక ఆర్థిక అవగాహన పొందింది. దాంతో బ్యాంకు ద్వారా 5000 రూపాయల అప్పును పొంది, ఆ డబ్బుతో ఒక ఆవును కొన్నది. ఆవు పాల ఉత్పత్తులను అమ్ముతూ కొంత నిలదొక్కుకున్నది.

తన చదువు కొనసాగించాలనుకుంది. దానికై అద్భుతమైన విషయం విన్నది. అదే ఓపెన్ స్కూల్. వెంటనే ఎస్.హెచ్.జి. మరియు ఇతర వ్యక్తుల ద్వారా ఓపెన్ స్కూల్ గూర్చి పూర్తిగా తెలుసుకుంది. పదవ తరగతి పరీక్ష ఫీజు కట్టింది. పట్టు వదలని విక్రమార్కురాలిలా చదివి పదవ తరగతి పాస్ అయింది. ఆమె సంతోషానికి హద్దులు లేవు. నిజానికి ఆమెది చదివే సమయమూ వయసూ కాదు. కానీ చదివింది. అంతటితో ఆగక డిగ్రీ పరీక్ష రాసింది. పట్టభద్రురాలయింది. ట్రైనింగ్ ఇన్ బుక్ కీపింగ్‌లో ఉపాధి అవకాశం పొందింది. దాంతో భారత దేశంలోని దాదాపు 8 రాష్ట్రాలు తిరిగి బుక్ కీపింగ్ సంబంధించిన ట్రైనింగ్స్ ఇచ్చింది. తద్వారా 26,30,498 రూపాయలను సంపాదించింది. 'ఈ మొత్తం ప్రక్రియకు బీజీభూతమైనది తిరుమల ధైర్యంగా తీసుకున్న నిర్ణయం టాస్ పరీక్ష రాయడం.

"మాటలు కోటలు దాటుతాయి. కానీ ఆచరణ అడుగైనా ముందుకు కదలదు"ని అంటారు. కానీ 'తిరుమల మాట అడుగు దాటదు. కానీ ఆచరణీయత మాత్రం కోటలు కాదు రాష్ట్రాలు దాటింది'. దీనికి ఓపెన్ స్కూల్ సొసైటీ అనేది ప్రధాన కారణం. "సాధనాత్ సాధ్యతే సర్వం" అనే మాటకు అక్షర ప్రతిరూపమే తిరుమల.

# 2. మారిన తలరాత



రాధ : విద్య చదువునిస్తుంది. చదువు బ్రతుకునిస్తుంది. (తనలో తాను గులుగుకుంటున్నట్లు.)

స్వర్ణ: రాధా ఈమె నీలోపల నీవే ఏదో మాట్లాడుకుంటున్నావ్.

రాధ: ఏం లేదు. ఐసిడిఎస్‌లో పని చేస్తున్న మా ఇంటి పక్కన ఉన్న కవితక్క మాటలని గుర్తు చేసుకుంటున్నా.

స్వర్ణ: ఏం మాటలూ? ఏంటి? "విద్య చదువునిస్తుంది చదువు బ్రతుకుని ఇస్తుంది" అని.

స్వర్ణ: అవును. తెలిసిన విషయమేగా!

రాధ: అందరూ మాటల్లో మాత్రమే పలికేది. కానీ దాని ఆచరణ చిరునామా నా దృష్టిలో కవితక్క మాత్రమే. అయినా, కవితక్క గురించి నీకేమైనా తెలుసా?

స్వర్ణ: ఏదో చిన్నప్పటి నుంచి కష్టాలు పడ్డట్లు తెలుసు. అంతే.

రాధ: అయితే కవితక్క గురించి చెబుతా.

ఆమె అట్టడుగు నుండి చెట్టంత ఎదిగింది. అందుకే నాకూ నీకూ మనందరికీ స్ఫూర్తి. తానిలా ఎదుగటానికి ఓపెన్ స్కూలే (TOSS) ప్రధాన కారణం.

ఇక వినమ్మా! చిన్నప్పటి నుంచి కవితక్క హుషారుగానే ఉండేది. ఆమె నిర్మల్ జిల్లాలో పుట్టింది. అందరి లాగే బడిలో కొంత చదివింది కూడా. కానీ ఇంట్లో పెద్దవాళ్లు 16 ఏళ్లకే మూడు ముళ్ల కార్యక్రమాన్ని ముగించారు. చదువుకోవాలన్న ఆమె ఆశ అత్తవారింటికి వెళ్ళాక క్రమక్రమంగా అడుగంటింది. కానీ తనకో కుటుంబం మొలకెత్తింది. మునగానాం, తేలానామనీ దాంట్లోనే కొట్టుమిట్టాడుతూనే ఉండేది. తన భర్త తాగుతూఉండడం వల్ల కవితక్కకు పరీక్షా కాలం వచ్చింది. తన భర్త త్రాగుడు అలవాటు మాన్పించాలని విశ్వ ప్రయత్నం చేసింది. కానీ ఆయన మానలేదు. సరి కదా ఇక తాను బ్రతుక కూడదని నిర్ణయం తీసుకున్నాడు. ఎవ్వరికీ తెలియకుండా ఆ దుర్వ్యసనంలోనే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడు. కవితక్క మీద ఆశనిపాతం పడ్డట్టయింది.

ఎటూ తోచలేదు. అమ్మ, అత్త ఇళ్ళ నుండి ఆశించిన సహాయ సహకారాలు పెద్దగా లభించలేదు. తానే స్వయంగా ముందడుగు వేసింది. స్వయం సహాయక సేవా బృందంలో ప్రవేశించింది. అంతటితో ఆగలేదు. చదువు కొనసాగించాలని భీష్మించుకుంది. ఇంకేం గాఢాంధకారంలో సూర్యుడిలా ఓపెన్ స్కూల్ వెలుగులు కనబడ్డాయి. ఆలస్యం చేయలేదు. 2011లో ఎస్. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణురాలయింది. సర్టిఫికెట్ సంపాదించింది. పరమానంద భరితురాలయింది. మరో మెట్టెక్కి ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ కూడా సాధించింది. కాకతీయ విశ్వవిద్యాలయంలో డిగ్రీ సర్టిఫికెట్ సంపాదించింది. ఇలా భీష్మ ప్రతిజ్ఞతో తన తలరాతను మార్చుకోవడం ప్రారంభించింది. అదృష్టం కలిసి వచ్చింది. ఎస్ఇఆర్‌పి (సెర్ప్) సంస్థలో చేరింది. తర్వాత ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఐసిడిఎస్‌లో ఉద్యోగాన్ని పొందింది. ఇప్పుడు దాంట్లో ఆమె ఉద్యోగం కొరకు వచ్చే వారిని ఇంటర్వ్యూ చేస్తుంది. మరి ఇదే కదా బ్రహ్మ రాత కూడా మార్చుకొని బంగారు జీవితాన్ని పండించుకోవడం అంటే.

స్వర్ణ: నిజంగా కవితకు దండం పెట్టాల్సిందే. మనమూ ఆమెలా ముందడుగు వేయాల్సిందే.

రాధ: అందుకే నేను ఎప్పుడూ కవితక్క మాటలను గుర్తుకు తెచ్చుకుంటూ ఓపెన్ స్కూల్‌లో ఫీస్ కట్టడానికి నడుం బిగిస్తున్న.

స్వర్ణ: పదా! ఇద్దరమూ కడుదాం!

# 3. మూల మలుపు



అది పచ్చని పల్లెటూరు. ప్రశాంత వాతావరణం. గోదావరి గలగలలు వినబడే ఖమ్మం జిల్ల. ఆ జిల్లాలోని చిరుమారి అనేది ఒక కు గ్రామం. గ్రామపు కుటుంబాల్లోని ఒక వేమూరి కుటుంబంలో జన్మించింది ఉమ.

వేమూరి ఉమ చిన్నప్పటి నుండి ఇంట్లో పనులకు సహాయ సహకారాలు అందించేది. పదమూడేళ్ళకే తాను అత్తవారింట అడుగుపెట్టింది. ఎందుకో కానీ ఉమకు కష్టాలు తప్పలేదు. కాలం క్రమంలో భర్తను విడిచి పెట్టాల్సి వచ్చింది ఉమకు. తన చిన్ని పాపలతో పుట్టింటికి చేరింది. ఇక కడగండ్లు మామూలేగా!

ఏదో చేయాలన్న తపన. తన పిల్లలకు చక్కని బ్రతుకు నివ్వాలన్న గాఢమైన ఆలోచనలతో స్టాలిన్ స్వయం సహాయక బృందంలో చేరింది. ఆమె స్థితి గూర్చి తెలిసిన బృందం వారు ఆమెకు రిసోర్స్ పర్సన్‌గా ఉద్యోగం ఇచ్చారు. ఉమ ఆ పని చేస్తూనే, సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు కదులుతోంది.

ఇక్కడే ఒక మూలమలుపు తిరిగింది. దాని గూర్చి తాను విన్న విషయాన్ని నిర్ధారించుకుంది. అదే... ఆ మలుపే...

'తనలాంటి వేల మందికి బాటలు వేస్తూ జీవన జ్యోతులను ప్రకాశింపచేస్తున్న తెలంగాణ సార్వత్రిక పాఠశాల' ఆలస్యం అమృతం విషం అనుకొని వెంటనే టాస్ (TOSS)లో పరీక్ష ఫీజు కట్టింది. బడిలో పాఠాలనూ విన్నది. కష్టపడి చదువుకుంది. ఎస్ఎస్‌సి సర్టిఫికెట్‌ను సాధించింది. ఇంటర్మీడియట్ నూ పూర్తి చేసుకుంది. ఇంకేముంది బ్రతుకు మీద అవగాహనతో సెర్ప్ కమిటీలో చేరింది. అందులో సిరిపిగా పని చేసింది. మన దేశంలోని 11 రాష్ట్రాలలోని ఎంతో మంది మహిళలను, మహిళా సంఘాలను అర్థం చేసుకోవడానికి ఈ పర్యటనలన్నీ ఆమెకు తోడ్పడ్డాయి. వీటిలో భాగంగా అనేక అసైన్మెంట్లను కూడా ఆమె పూర్తి చేసింది.

LOKOS App కోసం EMT శిక్షకురాలుగా చేరింది. తన నైపుణ్యాలనూ పెంచుకుంటూ నే అనేక మందికి తానూ శిక్షణ ఇచ్చి వారి ఎదుగుదలకు తోడ్పడింది. ఈ విషయంలో మన దేశంలోని మరో ఐదు రాష్ట్రాల్లో కూడా తిరిగి వచ్చింది.

ఇతరులకు సహాయం చేయడంలో ఉమ ఎప్పుడు ముందుంటుంది. తాను సహాయం చేసిన ఒక మహిళ కూడా డిగ్రీని పూర్తి చేసింది. అంతేకాదు అంగన్వాడీలో టీచర్‌గా ఆమె పని చేస్తున్నది. "చూశారా! మనసుంటే మార్గం ఉంటుంది." అని చెప్పడానికి ఇంతకంటే ఏం కావాలి?

కాసు డబ్బు చేతిలో లేని స్థితి నుండి ఇప్పుడు వేమూరి ఉమ సంవత్సరానికి రెండు లక్షల పైచిలుకు తాను స్వయంగా సంపాదిస్తుంది. ఇతరులకు మార్గాన్ని చూపుతుంది. తపనతో ఇంగ్లీష్ భాషను నేర్చుకున్నది. ఇప్పుడు అంతర్జాతీయ అవకాశాల గురించి ప్రయత్నిస్తూనే ఉన్నది.

ఇంత పెద్ద బాట ఏర్పడడానికి మూలమలుపు కారణము తెలంగాణ సార్వత్రిక పాఠశాల. ఇది ఎంత పెద్ద మార్పులు తీసుకొచ్చింది వేమూరి ఉమలో. ఎంత పెద్ద బాటను పరిచింది సమాజానికై.

# 4. న్యాయ బలం



నిట్టూర్పులు విడువకుము
వట్టి మాటలు వినకుండుము
పట్టుబట్టి అడుగేయుము
గట్టి శ్రద్ధను కనబరచుము

దిట్టగౌటకు 'టాస్' నెంచుము.
కట్టడిగను చదువు కొనుము
ఉట్టి లాగ మసలకుము
బెట్టుగ జీవితమున గెలువుము

ఇలాంటి భావాలు వచ్చే మాటలను పదేపదే వినిపిస్తాయి స్వయం సహాయక సమూహాలు. అందుకే దాంట్లో సభ్యురాలై జీవితంలో గెలిచి ఆదర్శంగా నిలిచింది ఓ మహిళ. ఆమె, ఒక్కప్పటి కాకతీయుల ప్రాంతం – నేటి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందింది. ఆ మహిళ అమ్మానాన్నలు కాకతీయ అని చక్కని పేరు పెట్టుకున్నారు. కాకతీయ జీవితంలో పేదరికం అనే శత్రువు పై నిరంతరం పోరాటం చేయవలసి వచ్చింది.

పెళ్లి అయిన కొన్ని రోజులకే 1994లోనే భర్తను కోల్పోయింది. ఆర్థికంగా మానసికంగా ఇబ్బందుల పాలయింది. ఒక దశలో తాను జీవితం చాలించాలనుకున్నది. కానీ తన పిల్లల బ్రతుకు కొరకు ధైర్యం తెచ్చుకున్నది. పొట్ట కూటి కొరకు తిప్పలు పడేది.

తల్లిదండ్రుల సహాయంతో 2006లో ఒక చిన్న పండ్ల దుకాణం పెట్టుకుంది. అదే సమయంలో ఆమెకు దగ్గరలో ఉన్న స్వర స్ఫూర్తి అనే స్వయం సహాయక సమూహంలో సభ్యురాలైంది. సెర్ప్ కమిటీలో చేరింది. సిఆర్‌పిగా నిలిచింది. నిలదొక్కుకుంది.

తన పెద్ద కొడుకు "తనను ఎప్పుడూ చదువుటకు ప్రోత్సహించేవాడు. దానికి దారిని కూడా చూపించాడు. ఇంట్లోనే ఉండి చదువుకోవడం" అని చెప్పినాడు. అది నచ్చింది కాకతీయకు.

"తన ఇంటిల్లిపాది దర్జాగా బతకడానికి దారి దీపమని భావించింది. ఆ దారి దీపమే తెలంగాణ సార్వత్రిక పాఠశాల. ఆ దీపాన్ని తాను పట్టుకుంది". ఆ వెలుతురులో 2019వ సంవత్సరంలో పదవ తరగతిని పూర్తి చేసుకుంది. 2022 కల్లా ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఆమెకు స్త్రీ సాధికారికత మరియు న్యాయంపై పట్టుసడలని నమ్మకం ఉంది. అందుకొరకే తాను ఒక న్యాయవాదిని కావాలనే కోరిక తనకు బలంగా నాటుకుంది. దాని కొరకే లా సెట్ పరీక్షకు సిద్ధమవుతోంది.

ఇలా తాను సిద్ధమవుతూనే సంవత్సరానికి లక్షల్లో ఆదాయాన్ని సంపాదిస్తున్నది. అనేక మంది బాలికలను కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో చేరడానికి ప్రేరేపిస్తున్నది. అవసరం ఉన్న అనేక మందికి తన సహాయ సహకారాలను అందిస్తూ ఉన్నది.

ఇక ఇప్పుడు తన సొంత ఇంటిని కూడా నిర్మించుకుంటున్నది. లా సెట్‌లో కూడా విజయం సాధించి ఆదర్శ మహిళగా నిలుస్తుందని భావిద్దాం! మరొక మాట. ఈమె ఇలా నిలబడటానికి కారణం మాత్రం టాస్ – తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీనే. టాస్ అనే దీపం సమాజానికి మరో జ్యోతిని అందించిందనుటలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

# 5. ఇంట్లోనే చదువు - ఇంటిని నిలుపు



కంకా సుజాతది మంచిర్యాల జిల్లాలోని జైనూరు గ్రామం. చిన్నప్పుడు తానూ ఆడింది. పాడింది. పాఠశాలకు వెళ్లే ప్రయత్నం చేసింది. కానీ పెళ్లి చేసినారు. భర్తకు సరియైన సంపాదన లేదు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నది. తన పెద్ద కూతురు గర్భంలో ఉన్నప్పుడు మరింత గడ్డుకాలం ఆమెకు దాపురించింది. చివరికి ఇంట్లో ఉ ండలేని పరిస్థితుల్లో తాను పుట్టింటికి చేరుకున్నది. అక్కడే సింధు ప్రియకు జన్మనిచ్చింది. తర్వాత ఆమె గ్రామ సహాయకురాలుగా పనిచేసింది. పార్ట్ టైం టీచర్‌గా పనిచేసింది. తనకు లభించే 1500 రూపాయలు సరిపోవనుకుంది

తన గ్రామంలోని దివ్య స్వయం సహాయక సమూహంలో సభ్యురాలు అయింది. సెర్ప్ కమిటీలో చేరి, సిఆర్పిగా పని చేసింది. ఇలా కాలం గడుస్తున్న సమయంలో ...

అనేక మందికి అండగా నిలుస్తూ అవిద్యను తొలగిస్తూ జీవన పోరాటంలో ఉత్తమ మార్గాన్ని చూపిస్తున్న తెలంగాణ సార్వత్రిక పాఠశాల టాస్... గూర్చి విన్నది. అంతే కళ్లెం లేని గుర్రం పరుగెతినట్లు చదువుట కొరకు సుజాత 2005లో ఓపెన్ స్కూల్‌లో ఫీజు కట్టింది. 2007 కల్లా ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణురాలైంది.

“పెళ్లయినాక చదవవేంటి? చదువులేదు, గిదువు లేదు. ఇంట్లో సంసారాన్ని చక్కబరుస్తూ కూర్చుండు. అంతేకానీ చదువు పేరట తిరగాలని చూడొద్దు”. అని గద్దించేవారు మన సమాజంలో చాలామంది కనబడతారు. వీరందరికీ సరైన సమాధానమే కంకా సుజాత. కంకా సుజాత పెళ్లి చేసుకున్న తర్వాతే తాను ఎమ్.ఏ. (సోషియాలజీ) చేసింది. టైప్ రైటింగ్ నేర్చుకుంది. డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ (డి.ఎడ్.) చేసింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ చేసింది. తాను అనేక రాష్ట్రాల్లో సి.ఆర్.పి. గా శిక్షణను కూడా ఇస్తున్నది. ఒక్కొక్క శిక్షణకు 1,50,000 రూపాయలను పొందుతుంది. తన కూతురు బీఫార్మసీ చేస్తున్నది. తన కొడుకు 9వ తరగతి చదువుతున్నాడు. ఇక తన భర్త ఎలక్ట్రిషియన్‌గా వృత్తిని బాగా చేస్తున్నాడు. తన కుటుంబానికి ప్రస్తుతానికి డబ్బుల విషయంలో కానీ, జీవితం విషయంలో కానీ ఇబ్బంది లేదు. తాను తనకు తెలిసిన వారందరినీ చదువు విషయంలో ఉత్తేజితలను చేస్తుంది. TOSS - టాస్ ద్వారా పదవ తరగతి పరీక్ష రాయమని చెబుతుంది. అలా చేయిస్తుంది కూడా. ఇంతకు ఈమెకు టాస్‌కు ఏం సంబంధం అంటారా? అయితే ఓసారి చదవండి.

సిఆర్‌పిగా తాను మూడు రాష్ట్రాల్లో ఉత్తమ శిక్షణను అందించింది. ఆమెను “మీ విజయానికి కారణం ఏమిటి”? అని అడుగుతే ‘ఇల్లాలి చదివే ఇంటికి వెలుగు’ అని గర్వంగా చెబుతుంది. అలా ఆమె చెప్పడానికి అంతర్గత కారణం మాత్రం టాస్‌లో ప్రవేశించడమే. చూశారుగా! చిన్నప్పుడు చదవలేకపోయినా చదువు మానివేసినా టాస్ చాలామందికి టాప్.

# అచ్చులు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | అం | అః |

# హల్లులు

| | | | | |
|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ |
| చ | ఛ | జ | ఝ | ఞ |
| ట | ఠ | డ | ఢ | ణ |
| త | థ | ద | ధ | న |
| ప | ఫ | బ | భ | మ |

| | | | |
|---|---|---|---|
| య | ర | ల | వ |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

# అంకెలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |

# లెక్కలు

$4 + 2 = 6$



$4 - 2 = 2$



$4 \times 2 = 8$



$4 \div 2 = 2$



# ఇంటింటా చదువు
# ఊరంతా వెలుగు

उल्लास
ULLAS
जन जन साक्षर
नव भारत साक्षरता कार्यक्रम

**Department of Adult Education**
**Telangana, Hyderabad - 500004**